# గ్రంథము యొక్క అనుక్రమణిక


| | | |
|---|---|---|
| 1. | హలాల్ అంటే ఏమిటి? | 7 |
| 2. | హలాల్ ఉద్యమం ముఖ్యోద్దేశం | 12 |
| 3. | హలాల్ పరిణామక్రమం | 13 |
| 4. | హలాల్ ఆర్థిక వ్యవస్థ : స్వభావం, ప్రచారం మరియు ప్రాచుర్యం | 17 |
| 5. | 'హలాల్ ఆర్థిక వ్యవస్థ' కు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన 'హలాల్ ధ్రువీకృత పత్రం (సర్టిఫికేట్) | 30 |
| 6. | హలాల్ ప్రమాణ పత్రం వ్యర్థత ! | 37 |
| 7. | హలాల్ ఆర్థిక వ్యవస్థ యొక్క హానికారక ప్రభావాలు | 44 |
| 8. | 'హలాల్ ఆర్థిక వ్యవస్థ'కు మరియు 'జిహాద్ ఉగ్రవాదం' వీటి మధ్య ఒప్పందం ! | 47 |
| 9. | 'హలాల్ ఆర్థిక వ్యవస్థ' ఎదుర్కోవడానికి హిందువులు అనుసరించాల్సిన మార్గం | 54 |
| 10. | భారత దేశంలోనూ, విదేశాల్లోనూ 'హలాల్ ఆర్థిక వ్యవస్థ' కు వ్యతిరేకత | 63 |
| 11. | హలాల్ ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా 'హిందూ జనజాగృతి సమితి' చేస్తున్న పోరాటం – సాధించిన విజయం | 71 |
| 12. | హలాల్ ముసుగేసుకున్న ఆర్థిక జిహాద్ పై పోరాటం | 79 |


**సూచన** దేశ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యవంతంగా ఉండాలంటే 'ఆర్థిక వ్యవస్థపై మత ప్రభావం' నేపథ్యంలో పరిశోధన, అధ్యయనాలను ప్రజలకు అందించడమే ఈ పుస్తకం ఉద్దేశం. ఇది ఎవరి మత మనోభావాలను దెబ్బతీయడానికి లేదా ఎవరి మధ్య విభేదాలు సృష్టించడానికి ఉద్దేశించినది కాదు.

# హలాల్ జిహాద్ ?

## ముందుమాట

'సుఖస్య మూలం ధర్మః ధర్మస్య మూలమర్థః (చాణక్య నీతిసూత్రాలు, అధ్యాయం 1) దీని అర్థం, 'ధర్మ'మే సుఖానికి మూలం మరియు ధర్మానికి మూలం 'అర్థం'. ఈ రకంగా సుఖము మరియు ధర్మము సంధర్భంలో 'అర్థం' యొక్క మహత్యాన్ని చెప్పారు. ధర్మశాస్త్రములో కూడా ధర్మ, అర్థ, కామ, మోక్ష ఈ నాలుగు పురుషార్థములలో 'అర్థం'ని చేర్చడం జరిగినది. నేటి ప్రపంచంలో ధనవంతుల మాటే శాసనం. రాజకీయపరమైన లక్ష్యాల నుంచీ దేశం కొరకు చేసే వ్యూహరచనల వరకూ, అలాగే అమెరికా, ఇంగ్లాండ వంటి దేశాలు వాటికున్న ధన బలం వల్లనే అభివృద్ధి చెందిన దేశాలుగా పిలవబడుతున్నాయి; ఈ బలంవల్లనే మిగతా దేశాలను అణగదొక్కగలుగుతున్నాయి. దీన్నిబట్టి ధనబలం ఎంత అవసరమో అర్థమౌతుంది. అటువంటిది, ప్రపంచాన్ని నాశనం చేయాలని మొండిపట్టుదలతో పోరాడుతున్న జీహాదీలకు ఇటువంటి ధనబలం గనక చేకూరితే ఇంకేమైనా ఉందా ? ప్రస్తుతం ప్రపంచమంతటా త్వరితగతిని వ్యాపిస్తున్న హలాల్ ఆర్థిక వ్యవస్థను చూస్తే భయం వేయక మానదు.

షరియా ఆధారిత 'ఇస్లామిక్ బ్యాంకు' వ్యవస్థను అనేక దేశాలు నిషేధించాయి. కానీ, కొంత మంది మతఛాందసం వల్ల వినియోగదారుల హక్కుల పేరిట, హలాల్ ఆర్థిక వ్యవస్థ వేళ్ళూనుకుంటోంది. ఏ వస్తువైనా లేదా ఏ విషయం అయినా గాని ఇస్లాంకు అనుగుణంగా, అనగా 'హలాల్' ఉండి తీరాలని ముస్లింలు పట్టు పట్టటం మొదలెట్టారు. దీంతో సహజంగానే లౌకిక భారత ప్రభుత్వ సంస్థలలో కూడా 'హలాల్ సర్టిఫికేట్' తప్పనిసరి అయిపోయింది. భారత జనాభాలో 15% ఉన్న అల్పసంఖ్యాక ముస్లింలు ఇస్లామి పద్ధతిలో హలాల్ మాంసం కోరడంతో మిగిలినవారు ఈ మాంసం తినడం తప్పనిసరి అయింది. అయితే ఈ 'హలాల్ సర్టిఫికేట్' మాంసంతో ఆగలేదు; తినుబండారాలు, మందులు, వైద్యశాలలు, పర్యాటక వ్యవస్థ, వాణిజ్య సముదాయాలు, కాస్మెటిక్కులు అంటూ ఎన్నో రంగాలకు విస్తరిస్తోంది.

ఇస్లామి దేశాలకు చేసే ఎగుమతులపై 'హలాల్ సర్టిఫికేట్' తప్పనిసరి. నేడు 'మెక్‌డోనాలడ్స్' వంటి బహుళ జాతీయ సంస్థలు హిందువులు అధికంగా ఉన్న భారతదేశంలో వందశాతం హలాల్ సర్టిఫికేట్ ఉన్న వస్తువులను మాత్రమే అమ్మడంతో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ఈ విధంగా ఏర్పాటు చేయబడ్డ హలాల్ ఆర్థిక వ్యవస్థ, రోజురోజుకి మరింత బలోపేతం చెందుతూ, ఆనతి కాలంలోనే రెండు ట్రిల్లియం యూఎస్ డాలర్లకు మించి పెరిగిపోయింది.

నేడు ప్రపంచమంతటా 'హలాల్ ఆర్థిక వ్యవస్థ' పై వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఆస్ట్రేలియా పార్లమెంటు 'పెరుగుతున్న మత చాందసత్వానికి 'హలాల్ ఆర్థిక వ్యవస్థ' నిధులు సమకూరుస్తోందని ఆరోపిస్తూ, దీనిని నిషేధించాలని నిర్ణయించుకుంది. మతంపై ఆధారపడ్డ ఆర్థిక వ్యవస్థ దేశంలో ఉన్న అనేక అన్య వ్యవస్థలపై ప్రభావం చూపిస్తుందన్నది నిర్వివాదాంశం. షరియా చట్టానికి అనుగుణమైన ఆర్థిక వ్యవస్థను, మరీ ముఖ్యంగా భారతదేశపు లౌకిక మూలాలను సైతం ప్రభావితం చేసే ఆర్థిక వ్యవస్థను నిర్మించబడుతుంది. ఇది స్థానిక వర్తకులను, సాంప్రదాయ వాణిజ్య వర్గాన్ని, పారిశ్రామిక సంస్థలను, మొత్తం మీద మన దేశాన్ని ఈ వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో అధ్యయనం చేయడం అత్యంత అవసరం. భారతదేశం అప్రమత్తం కావలసిన సమయం వచ్చింది. హలాల్ ఆమోదముద్రను ఇచ్చే ఇస్లామీ సంస్థల ఆదాయంపై భారత ప్రభుత్వం లోతుగా పరిశోధించాలి. భారత ప్రభుత్వానికి చెందిన 'FSSAI' ఉండగా ప్రైవేటు సంస్థలు ఇచ్చే హలాల్ సర్టిఫికేట్ మనకు ఎందుకు ?

ఈ నేపథ్యంలో, ఈ సంకలనాన్ని మీ ముందుకు తేవడం యొక్క ముఖ్య ఉద్దేశం ఒక మత వర్గానికి చెందిన వారిని ప్రశ్నించడం గాని, అవమానించడం కానీ కానే కాదు. 100 కోట్ల హిందువుల హక్కులను గౌరవించడం, వారికున్న వినియోగ హక్కులను తెలియజేయడం, ఈ దేశంపై పొంచి ఉన్న ప్రమాదాన్ని గూర్చి హెచ్చరించడం కోసం మాత్రమే గ్రంథం. ఈ గ్రంథం చదివి హిందూ వినియోగదారుడు జాగృతుడవ్వాలని శ్రీకృష్ణుడికి ప్రార్థిస్తున్నాను. – సంకలనకర్త